

మీ జీకే.. ఓకేనా?

# కరెంట్ మీటర్

**1** నేపాల్ ప్రభుత్వం తమదేశంలో ఏ నగరాన్ని 'పర్యాటక రాజధాని'గా ప్రకటించింది?

**2** 2023 సంవత్సరంలో దేశ వ్యాప్తంగా అత్యుత్తమ భద్రతా ప్రమాణాలు పాటించిన భారీ నిర్మాణంగా నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ 'సేఫ్టీ అవార్డు – 2023' ఏ కట్టడానికి లభించింది?

**3** ఫిబ్రవరి 23 నుంచి మార్చి 17 వరకు జరిగిన వుమెన్స్ ప్రీమియర్ లీగ్ – 2024లో విజేతగా నిలిచిన జట్టు ఏది? ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ ఎవరు?

**4** సంక్షేమం, మానవతా కారణాల దిశగా అసాధారణమైన అంకిత భావం ప్రదర్శించిన వ్యక్తులకు ఇచ్చే పీవీ నరసింహారావు స్మారక పురస్కారాన్ని ఈ ఏడాది ఎవరికి ప్రదానం చేశారు?

**5** దేశ రాజధాని ఢిల్లీలో టిబెటన్ వంటకం మోమోలకు ప్రసిద్ధిచెందిన దుకాణం ట్రేడ్‌మార్క్ విషయం ఇటీవల వార్తల్లో ప్రముఖంగా నిలిచింది. ఆ దుకాణం ఏది?

**6** ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 143 దేశాలకు సంబంధించిన 'వరల్డ్ హ్యాపీనెస్ ఇండెక్స్' విడుదల చేసింది. ఆనందకర దేశాల్లో ఏ దేశం అగ్రస్థానం దక్కించుకుంది? భారత్ ర్యాంకు ఎంత?

**7** ఆరేండ్ల వయసులోనే పోలియో బారినపడి 72 ఏండ్లపాటు ఒక ఇనుప యంత్రంలో జీవించిన అమెరికాకు చెందిన వ్యక్తి మార్చి 13న కన్నుమూశారు. 'పోలియో పాల్'గా ప్రసిద్ధిచెందిన ఆయన అసలుపేరేంటి?

**8** తెలుగు సినిమా క్యారెక్టర్ నటులు రావు రమేశ్, అజయ్ ఘోష్ హీరోలుగా సినిమాలు రూపొందుతున్నట్టు వార్తలు వచ్చాయి. ఆ చిత్రాలు ఏవి?

**9** 1984లో 'జనరల్ హాస్పిటల్' సిరీస్‌లో టెర్రీ బ్రాక్ పాత్రలో ప్రేక్షకుల ఆదరణ పొందిన హాలీవుడ్ నటి ఒకరు మార్చి 12న మరణించారు. ఆమె ఎవరు?

**10** ఇటీవల భారత ఈశాన్య సరిహద్దు రాష్ట్రం అరుణాచల్‌ప్రదేశ్‌లో సముద్ర మట్టానికి పదమూడువేల అడుగుల ఎత్తులో ప్రపంచంలోనే పొడవైన రెండు సొరంగాల టన్నెల్ మార్గం ప్రారంభమైంది. దాని పేరేంటి?




## జవాబులు

1. పొఖారా నగరం
2. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం
3. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(విజేత), దీప్తి శర్మ (ప్లేయర్ ఆఫ్ ద సిరీస్)
4. టాటా సన్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా
5. డోల్మా ఆంటీ మోమో స్టాల్
6. ఫిన్‌లాండ్ మొదటి స్థానం, భారత్‌ది 126వ స్థానం
7. పాల్ అలెగ్జాండర్
8. మారుతీనగర్ సుబ్రమణ్యం (రావు రమేశ్), మ్యూజిక్‌షాప్ మూర్తి (అజయ్ ఘోష్)
9. రాబిన్ బెర్నార్డ్
10. సేలా కనుమ సొరంగ మార్గం